
# పెద్దల సబ్బాతుబడి పాఠములు

# యెహోషువ గ్రంథము

# విశ్వాస పాఠములు

## నాల్గవ త్రిమాసం-2025



**అక్టోబరు, నవంబరు, డిశంబరు - 2025**


గ్రంథకర్త

**బర్నా మగయరోశి**

అనువాదం

**చింతా ప్రకాష్**

5వ పాఠం అక్టోబరు 25-31

# దేవుడు నీ కొరకు యుద్ధము చేయును

సబ్బాతు మధ్యాహ్నము అక్టోబరు 25

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : ఆదికాం 15:16; లేవీ కాం 18:24-30; 2తిమో 4:1-8; నిర్గమ 23:28-30; ద్వితియో 20:10, 15-18; యెషయా 9:6.**

**కంఠతవచనం : "ఇశ్రాయేలు దేవుడైన యెహోవా ఇశ్రాయేలీయుల పక్షమున యుద్ధము చేయుచుండెను గనుక ఆ సమస్త రాజుల నందరిని వారి దేశములను యెహోషువ ఒక్క దెబ్బతోనే పట్టుకొనెను" (యెహోషువ 10:42).**

యెహోషువ గ్రంథములో కొన్ని గందరగోళ పరిస్థితులను వివరించే దృశ్యములున్నవి. ఒక ప్రత్యేకమైన ప్రజలకు చెందిన గుంపును వేరొక గుంపునకు చెందిన ప్రజలను నాశనము చేయమని సాక్షాత్తు దేవుడే వారికి ఆజ్ఞాపించుట అనే విషయము అనేక క్లిష్టమైన ప్రశ్నలకు కారణమైంది. దేవుడు యుద్ధము చేయుడి అనే పిలుపు నివ్వడము చర్చనీయాంశముగా మారినది.

పాతనిబంధనలో దైవ సంబంధమైన యుద్ధము అనే అంశము ఎన్నో సవాళ్ళతో కూడుకొనినది. పాతనిబంధనలో దేవుడు ఈ విశ్వమంతటి మీద సార్వభౌమాధికారముగల రాజుగా చిత్రీకరింపబడుట వలన, ఈ విశ్వములో ఏమి సంభవించినా ఏదో ఒక విధముగా నేరుగా గాని లేక పరోక్షముగా గాని దేవుడే చేసిన కార్యముగా పేర్కొనుట జరిగినది. అందువలననే ఈ ప్రశ్న ఉత్పన్నమైనది. అటువంటి విషయాలను దేవుడు ఏవిధముగా అనుమతిస్తాడు? ఈ విధముగా ప్రశ్నించుట తప్పనిసరియైనది. గత వారము పాఠములో మన జీవితాలలో చోటు చేసుకునే అనేక విషయాలకు సంబంధించి ఒక యుద్ధము వ్యాపించి మానవ చరిత్రలోనే మునుపెన్నడు పోరాడని రీతులలో దేవుడు తానే స్వయముగా ఆ యుద్ధములో పాల్గొనిన విషయాన్ని చదువుకున్నాము. ఆ సంఘర్షణకు సంబంధించిన వివరములను బట్టే బైబిలు సంబంధమైన, ఈ లోక సంబంధమైన చరిత్రలో చోటు చేసుకొనిన సంఘటనలను గూర్చి మనము పూర్తిగా అర్థము చేసుకొనగలుగుచున్నాము.

దైవ ప్రేరితమైన యుద్ధములలో దాగియున్న క్లిష్ట పరిస్థితులను గూర్చి ఈ వారము మన అన్వేషణను కొనసాగించబోవుచున్నాము. దేవుడే ప్రేరేపించిన యుద్ధముల యొక్క పరిస్థితులు మరియు వాటికున్న పరిస్థితులు, పరిమితులు పాతనిబంధన ప్రవక్తల దర్శనముల ద్వారా కడవరి కాలములో లభించు సమాధానమును మరియు అటువంటి యుద్ధములవలన ఎదురయ్యే ఆధ్యాత్మిక అంతర్భావములను గూర్చి ఈ వారము మనము తెలుసుకొనబోవుచున్నాము.

– నవంబరు 1 సబ్బాతు దినమున ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతుబడి పాఠమును అధ్యయనము చేయుటకు సిద్దపడుడి.

ఆదివారం అక్టోబరు 26

## కనానీయుల యొక్క హేయమైన పాపములు

**ఆది 15:16; లేవీ 18:24-30; ద్వితియో 18:9-14; ఎజ్రా 9:11 చదువుడి.**

"కానాను దేశములో నివసించుచున్న ప్రజల యొక్క హేయమైన పాపమును గూర్చి పరిపూర్ణముగా అర్ధము చేసుకొనుటకు యెహోషువ గ్రంథము ఒక్కటే చదివితే సరిపోదు. అనేక ఇతర గ్రంథాలను కూడా చదవాలి. కనానులో నివసించే ఆయా దేశాల ప్రజలు అనుసరించే హేయ కృత్యములను అనగా పిల్లలను బలి అర్పించుట, అగ్ని గుండమును దాటించుట, శకునము చెప్పుట, సోదె చెప్పుట, మేఘ శకునములు, సర్పశకునములు చెప్పుట, చిల్లంగి వానిని, మాంత్రికుని ఇంద్ర జాలకుని, కర్ణపిశాచి నడుగు వానిని, దయ్యముల యొద్ద విచారణ చేయువానిని" దేవుడు నిషేధించెను (ద్వితియో 18:9-12).

అతి పురాతన యుగరిటిక్ వ్రాతలను (రాస్‌శమ్రానుండి) పరిశీలించినచో కనానీయుల మతము, సమాజము గురించి ఇంకా లోతైన విషయాలు వెలుగులోనికి వస్తాయి. ఆనాటి వారి సంస్కృతితో పాటు పాతనిబంధన నీతి నియమావళి ప్రకారము కూడా కనానీయులు అనుసరించిన విధానములన్నిటి మీదను నిషేధము విధించబడెను.

కనానీయుల మతము ప్రాకృతిక మతము, సహజ ప్రకృతిలో కనబడే విషయాలే వారి నమ్మకమునకు ఆధారములు. ఒక చిహ్నము లేక రూప దర్శకముగా కనిపించే ఆ ఆకారములే సంతానోత్పత్తికి దోహదపడుననే నమ్మకము వారిది. సంతానోత్పత్తికి దోహదపడే ఆ దేవుళ్ళు మరియు దేవతల మధ్యన జరిగే లైంగిక సంపర్కము అదుపు చేస్తుందని వారి గట్టి నమ్మకము. అందుచేత వారి మధ్య లైంగిక సంబంధముందనే ఉద్దేశముతో మనుష్యులే విచ్చలవిడిగా శృంగారములో పాల్గొని అది వారు నమ్మే దేవుళ్ళకు, దేవతలకు జరిగినట్లుగా భావించేవారు. ఈ భావముతో కూడిన ఊహలవలననే "పవిత్ర" వ్యభిచారము అనే వ్యవస్థ పుట్టుకొని వచ్చుటకు కారణమైంది. అ పవిత్ర వ్యభిచారములో స్త్రీ, పురుషులు ఇరువురు పాల్గొనేవారు. దీనినే వారి మతాచారముగా పేర్కొని విచ్చలవిడిగా త్రాగి అనైతిక లైంగిక చర్యలలో బాహాటముగా పాల్గొనే సంస్కృతి సృష్టించుకున్నారు.

ఏదైనా ఒక అభిప్రాయము, ఆ ప్రజలు పూజించే దేవుళ్ళకున్న అభిప్రాయములకు మించి ఉండవు. వారనుసరించే జీవిత విధానము, వారి ఆలోచన సరళి, వారు పూజించే దేవతల యొక్క అభిప్రాయాలుగా నమ్మిన కనాను ప్రజలు వారనుసరించిన మతాచారాలలో సొంత పిల్లలను బలియిచ్చుట చేసేవారు. అట్టి చర్యలను బైబిలు హేయమైనవిగా ఎంచి త్రోసి పుచ్చెను.

పురావస్తు శాస్త్రములు రుజువులుగా చూపిన విషయాలను బట్టి కనాను దేశ ప్రజలు క్రమము తప్పకుండా తొలి సంతానమును వారు నమ్మిన దేవతలకు, నిజమైన దయ్యములకు బలి అర్పించి పూజించేవారు అని కనుగొనిరి. చిన్న చిన్న అస్తి పంజరములను పెద్ద పెద్ద జాడీలలో కుక్కి కృతజ్ఞతా పూర్వకమైన మాటలు చెక్కి వారి విశ్వాసమును తెలియజేసుకొనెడి వారు.

ఇశ్రాయేలీయులకు కనాను దేశమును వాగ్దాన భూమిగా ఇచ్చుటకు దేవుడు వాగ్దానము చేసెను గనుక కనానీయులను సమూలముగా నాశనము చేయవలెననే తీర్మానము

దేవునికి తరువాత పుట్టిన తలంపు కాదు. కనాను ప్రజలకు కొంత కృప కాలము నిర్ణయింపబడెను. అదనముగా ఎక్కువ సమయమిచ్చి వారిలో మార్పు కోరిన దేవుడు, ఆ సమయము ముగిసిన తరువాత వారిని సంహరించుటకు దేవుడు పూనుకొనెను. వారికి అవకాశము ఇవ్వబడెను. అయితే వారు దానిని దుర్వినియోగము చేసుకున్నారు. వారి భయంకర జీవన శైలినే కొనసాగించారు. చివరికి దేవుడు వాటన్నిటికి సమాప్తము పలికెను.

**సోమవారం** **అక్టోబరు 27**

## సర్వోన్నత న్యాయాధిపతి

**ఆది 18:25; కీర్తన 7:11; కీర్తన 50:6; కీర్తన 82:1; 96:10; 2తిమో 4:1,8 చదువుడి. దేవుని యొక్క నీతి స్వభావమును గూర్చి ఈ వాక్యములు ఏమి చెప్పుచున్నవి? ఈ విశ్వ మంతటికి సర్వోన్నత న్యాయాధిపతిగా దేవుని పాత్రను మనమే విధంగా అర్థము చేసుకొనగలము? ఆయన తలపెట్టిన యుద్ధమును గూర్చి ఎట్లు సమర్థించగలము?**

..........................................................................................................

పరిశుద్ధత అనే దేవుని యొక్క స్వభావమును బట్టి ఆయన పాపమును సహించలేదని అర్థము. ఆయన ఓర్పు గలవాడు. సహనశీలి. అయినప్పటికి పాపము దాని యొక్క చివరి ఫలితమైన మరణమును అనుభవించవలసినదే (రోమా 6:23) యావేహ్ యెహోవా దేవుడు పాపమునకు వ్యతిరేకముగా యుద్ధమును ప్రకటించెను. అది ఎక్కడ కనిపించినను ఆయన దృష్టిలో పాపము పాపమే. అది ఇశ్రాయేలీయులలో కనిపించిన లేక కనానీయులలో కనిపించిన అది ఒక్కటే. అది ఇతర దేశాల వలెనే ఇశ్రాయేలీయులు కూడా యుద్ధాలలో పాల్గొనుట ద్వారా వారు పవిత్రపరచబడలేదు. (ద్వితియో 9:4,5; 12:29,30) ఇశ్రాయేలీయుల యావెహ్ యొక్క పిలుపుమేరకు వారు యుద్ధములో పాల్గొనినను, తాను ఎన్నిక చేసుకున్న దేశమునకు వ్యతిరేకముగా కూడా తీర్పు నిచ్చెను. పురాతన కాలము నాటి తూర్పు దేశ ప్రజల వలె కాకుండా, ఇశ్రాయేలీయుల పక్షమున దేవుడు యుద్ధము చేయనప్పుడు, వారు ఘోరముగా ఓడిపోవుటయే గాక, వారి శత్రువులు వారిని బందీలుగా కొనిపోయి హింసించిరి. ఆవిధముగా ఇశ్రాయేలీయులు పాల్గొనిన యుద్ధములు పవిత్రములుగా భావించినా దేవుడు కొన్ని సమయాలలో వారి పక్షమున యుద్ధములు చేయనందున ఫలితములు తారుమారైనవి (యెహోషువ 7తో పోల్చి చూడుడి).

దేవుడు సర్వోన్నత న్యాయాధిపతిగా వ్యవహరించిన కార్యక్రమములలో పాల్గొనినప్పుడు మాత్రమే అది పవిత్ర యుద్ధముగా పరిగణింపబడెను. ఈవిధముగా ఇశ్రాయేలీయులు సాధించిన అన్ని యుద్ధములు కూడా వేరే స్వభావము అందులో కనిపిస్తుంది. పురాతన ప్రపంచములో సొంత రాజరికమును ఏర్పాటు చేసుకొనుటకు చేసిన యుద్ధాలు ఎక్కువ. అట్టివి తరచూ జరిగేవి. అయితే ఇశ్రాయేలీయులు పాల్గొనినవి ఎవరో ఒకరి పేరు ప్రతిష్టలను కాపాడుటకు చేసినవి కాదు గాని దేవుని యొక్క న్యాయము మరియు సమాధానము ఆ దేశములో నెలకొల్పుటకు చేసినవే. అందును బట్టి పవిత్ర యుద్ధము అనే భావము, దేవుని నియమాలను స్థాపించుట కొరకును, విశ్వమంతటి మీద దేవుడే సార్వభౌమాధికారము గల రాజని ప్రకటించుటకును జరిగినవి. అయితే దేవుడే యుద్ధము చేయుచున్నాడనే విషయానికి వస్తే, దేవుని గూర్చి పైన ఉదహరించిన భావము మారిపోతుంది. అయితే దేవుడు ఎప్పుడూ

న్యాయమును స్థాపించుట కొరకే యుద్ధము చేసెను.

యావెహ్ ఒక యుద్ధ శూరుడుగా, ఆయనే ఒక సర్వోన్నత న్యాయాధిపతిగా ధర్మశాస్త్ర నియమాలను, ఆయన స్వభావమును తెలియపర్చే ధర్మశాస్త్రమును ఆయన గౌరవించి దాని ప్రకారము మనుష్యులు పరిపాలన సాగించుకోవాలని ఆయన ఉద్దేశము. అందుచేత ఆయన దేవుడైయుండి, ఒక యుద్ధ శూరుడుగాను, రాజుగాను న్యాయాధిపతి గాను ఆయన విధులను ఆయా సమయములయందు నిర్వహించెను. ఆయన స్థాపించిన నియమ నిబంధనలను ఉల్లంఘించే చర్య తిరుగుబాటే కావచ్చు. దేవుడు వాటిని సహించలేదు. అందుచే యుద్ధము చేయుట విజయము సాధించాలని కాదు గాని న్యాయము, సమాధానము తిరిగి స్థాపించుట ముఖ్యము. చివరికి తీర్పు తీర్చినను యుద్ధము చేసినా, న్యాయము తిరిగి స్థాపించిన ఇవన్నియు కూడా దేవునికి చెందిన కార్యములే.

**పక్షపాత ధోరణి చూపించకుండా దేవుడు నీతిమంతుడైన న్యాయాధిపతియైయున్నాడనే విషయములో మీ అభిప్రాయాలు తెల్పండి. నిరంతరము పాపమును సహించుచున్న దేవుడు సువార్తలో ఏవిధముగా ఒక భాగమైయున్నాడు?**

**మంగళవారం** **అక్టోబరు 28**

## స్వాధీనం వదులుకోవడం లేక సర్వనాశనం చేయుట

**నిర్గమ 23:28-30; నిర్గమ 33:2; నిర్గమ 34:11; సంఖ్యా 35:52; ద్వితియో 7:20లను నిర్గమ 24:13; ద్వితియో 7:5; ద్వితియో 9:3; ద్వితియో 12:2,3 మరియు ద్వితియో 31:3,4తో పోల్చి చదువుడి. యుద్ధములో సాధించిన విజయము మరియు జరిగిన వినాశనము యొక్క లక్ష్యమును గూర్చి ఈ వాక్యములు ఏమి బయలుపర్చినవి?**

కనానీయులను సమూలముగా నిర్మూలించాలనేది దేవుని యొక్క ముఖ్య ప్రణాళిక కాకపోయినను వారి స్వాధీనములో ఉన్న కనాను దేశమును వదులుకుంటే సరిపోతుందనుకొనెను. పైన పేర్కొనబడిన వాక్యములన్నింటిని పరిశీలించినట్లయితే అందులో వాడబడిన కొన్ని పదములు అనగా, స్వాధీనం వదలుకొనుట, వెళ్లగొట్టుట, చెదరగొట్టుట అనే పదములనుబట్టి గమనిస్తే కనానీయుల మీద ఇశ్రాయేలీయులు జరిపిన దాడుల యొక్క లక్ష్యము వారి వాగ్దాన భూమిలో నివసించకుండా చేయడమే ఇశ్రాయేలీయుల ముందున్న సవాలు. మనుష్యులతో యుద్ధము చేయుటతోపాటు, ఇశ్రాయేలీయుల మీదున్న రెండవ బాధ్యత ఏమంటే కనానీయులు చేసిన విగ్రహారాధనకు సంబంధించిన విగ్రహాలు, ఇతర వస్తువులను కూడా నాశనము చేయాలనెడి లక్ష్యము కూడా ఉందన్నట్లు వాక్యములు తెలియపరుచుచున్నవి. ముఖ్యముగా విగ్రహారాధనకు చెందిన బలిపీఠములు, పూజా మందిరములు, కనానీయుల మతమునకు చెందిన కేంద్రాలను నిర్మూలించవలసియుంది.

కనానీయులు సమాజము అనుసరించిన అవినీతికరమైన సంస్కృతి తొలగించాలనునది పవిత్ర యుద్ధము యొక్క లక్ష్యము, ఇశ్రాయేలీయులు కనాను దేశమును స్వతంత్రించుకొనినప్పుడు వారి సంస్కృతి మరియు విగ్రహారాధన నియమములతో ఇశ్రాయేలీయులు కలిసిపోయి అపవిత్రతను, మాలిన్యమును మూటకట్టుకొనకుండా తప్పించుటకు, అవినీతిని ప్రోత్సహించుచున్న కనాను మత విధానములను పూర్తిగా నిర్మూలము

చేయవలెను. అయితే ఇశ్రాయేలీయులు కనాను దేశముపై పవిత్ర యుద్ధము మొదలు పెట్టక పూర్వమే కనానీయులు కొందరు వ్యక్తిగతముగాను దేవుని సార్వభౌమాధికారమును గుర్తించుట ద్వారా యుద్ధము ప్రారంభించకముందే వలస విధానముననుసరించి కనాను దేశమును విడిచిపారిపోయిరి. యెహోషువ 2:9–14; న్యాయాధిపతులు 1:24–26తో పోల్చి చూడండి. పవిత్రయుద్ధము ఆరంభమైన నాటికి కనానీయులలో ఎక్కువ శాతం జనాభా బలమైన గోడలు నిర్మింపబడిన అనేక పట్టణాలలోనికి తరలివెళ్ళిపోయి ఇశ్రాయేలీయుల యెడల దేవునికున్న ప్రణాళికలను ఎదిరించుచు, హృదయములను కఠినపరచుకొనిన కనానీయులు ఎక్కువ వినాశనము చెందుదురు (యెహోషువ 11:19,20) .

అయితే ఈ విషయములో కూడా, ఒక ప్రశ్న తలెత్తుచున్నది. కనానీయులను వారి దేశములో నుండి తరిమి వేయుటే ఇశ్రాయేలీయుల ప్రధమకర్తవ్యముగాని, వారిని లేకుండా నిర్మూలము చేయాలనే ప్రణాళిక లేనప్పుడు, ఇశ్రాయేలీయులు ఎందుచేత అనేకమంది కనానీయులను చంపివేసిరి.

ఈ అంశము మీద బైబిలు వాక్యములను పరిశీలించినయెడల కనానీయులను వారి దేశములోనుండి తరిమివేయుటతో పాటు, వారి సంస్కృతిని కూడా తుడిచి పెట్టి వేయబడాలి అనేది ప్రాథమికముగా ఉన్న ప్రణాళికలో భాగము. ఐగుప్తు దేశములో ఫరో తన హృదయమును కఠినపరచుకొనినట్లు కనానీయులు కూడా వారి హృదయాలను కఠిపరచుకొని నందున వారు సమూలముగా నాశనము చేయబడుట సంభవించినది.

**మీ సొంత స్వభావము మరియు అలవాట్ల నుండి పెరికి వేయబడిన మరియు నిర్మూలము చేయబడిన విషయాలేమిటి?**

**బుధవారం** **అక్టోబరు 29**

## స్వేచ్ఛా నిర్ణయము

**ద్వితియో 20:10, 15–18; 13:12–18 మరియు యెహోషువ 10:40 చదువుడి. యుద్ధ నియమము మరియు ఇశ్రాయేలు పట్టణములో విగ్రహారాధనకు వ్యతిరేకముగా అనుసరించిన పద్ధతులను గూర్చి ద్వితియోపదేశకాండములో వివరించబడిన విషయాలు మనకు అవగాహన కలుగుటకు ఎట్లు సహాయపడును? యుద్ధములో ఇశ్రాయేలీయులు పూర్తిగా నాశనము చేయుటకు పరిమితులేమిటి?**

యుద్ధములో ప్రజలను నాశనము చేయవలసి వచ్చినపుడు ఆ చర్యను వివరించుటకు హెబ్రీ భాషలో 'బెరమ్' అనే ఒక ప్రత్యేకమైన పదము వాడబడెను. ఈ పదము దేనిని 'నిషేధించింది' దేనిని ధిక్కరించింది. దేనిని నాశనము చేయుటకు ప్రత్యేకించబడింది అనే విషయాలను వివరించేటప్పుడు ఆ ప్రత్యేక పదము వాడబడెను. ఎక్కువ సమయాలలో యుద్ధము జరుగుచున్నపుడు ప్రజలను జంతువులను మరల తిరిగి అదే ప్రాంతములకు రాకుండా నిషేధమును విధించి వేరే ప్రాంతములకు తరలించడము జరుగుతూ ఉంటుంది. లేని యెడల యుద్ధ తంత్రము ప్రకారము ప్రజలు మరియు జంతువులు ఎక్కువ మొత్తములో నాశనము చేయబడును. అయితే ఈ 'బెరమ్' అనే పదమునకున్న భావము అనగా సంపూర్ణముగా నాశనము చేయబడాలనునది అందులో ఉన్న భావము. అయితే ఇక్కడ దేవుని యొక్క స్వభావమునకు మరియు ఆయన గౌరవమునకు భంగము కలుగుచున్నది.

ఈ లోకములోనికి పాపము ప్రవేశించినది మొదలు తటస్త వైఖరి అనేది లేదు. ఒకరు దేవుని పక్షముననైనను లేక ఆయనకు వ్యతిరేక పక్షముననైనను ఉండవలసినదే. మధ్యస్థముగా ఉండుట లేదు. ఒక పక్షమున ఉన్నట్లయితే అది జీవమునకు నడిపించును. అనగా నిత్యజీవమునకు నడిపించును. వేరొక పక్షమున ఉంటే నిత్య మరణమునకు నడిపించును.

సంపూర్ణముగా వినాశనము చేయుట అనగా పాపమునకు మరియు దుర్మార్గమునకు వ్యతిరేకముగా దేవుని యొక్క నీతి మరియు న్యాయమైన తీర్పు ఇవ్వబడుతుంది. దేవుడు అమలు పరచుట చేత తన తీర్పును అనగా పాపమును దుర్మార్గమును నాశనము చేయాలనెడి తీర్పును అమలు చేయుటకు సాక్షికముగా పురాతన ఇశ్రాయేలును ఆయన ఎన్నిక చేసుకొనిన జనాంగముగా ఇవ్వబడెను. ఇదొక ప్రత్యేకమైన విధానమైయున్నది. దుర్మార్గమును పాపమును నాశనము చేయాలనెడి దేవుని యొక్క తీర్పును సాక్షికముగా పురాతన కానానులో, ఒక భౌగోళిక ప్రాంతములో చాలా వివరముగా విశదీకరింపబడిన తరువాత చరిత్రలో ప్రత్యేక కాలమునకు మాత్రమే పరిమితము చేయబడిన రాజ్యాధికారము కలిగి, ఆయన అధికారము క్రిందనే ఆ ప్రత్యేక తీర్పు అమలు చేయబడెను అనే విషయము ఇక్కడ విదితమగుచున్నది. దేవునికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేసిన వారిని శిక్షించడమే వారి లక్ష్యమైయున్నది. ఒకవేళ నాశనము చేయబడాలనే తీర్పు అమలు చేయబడకపోయినను వారు మారుమనస్సు పొందేవారు కాదు. అందుచేత వారిని నాశనము చేయాలనే దేవుని నిర్ణయము ఏక పక్షమైనది, అంతేగాని దేశాభిమానముతో చేసింది కాదు.

ఇంకా ముఖ్య విషయమేమంటే అదే జీవితవిధానము ఇశ్రాయేలీయులు అనుసరించినను, కనానీయులవలె తీర్పునకు గురౌతారని దాని భావము (ద్వితియో 13) రెండు గుంపులకు చెందిన ప్రజలు దైవికమైన యుద్ధములో నిలువబడిన ఒక పక్షమునుండి వేరొక పక్షానికి మారే అవకాశం ఉంది. ఉదా: రాహాబు, ఆకాను. ఏకపక్ష నిర్ణయముతో ప్రజలకు రక్షణ జరగదు. యావెహ్‌తో బాంధవ్యము కలిగి తిరుగుబాటు చేసినచో ఆధిక్యత ఉండదు. రక్షణ తీసివేయబడిన వారు దేవునికి సమర్పించుకుంటే రక్షణ కలిగి వారు జీవింతురు.

**దేవునిని ధిక్కరించుట వలన కనానీయులకు సంభవించిన నష్టము ఏమిటి? వ్యక్తిగతముగా ఉన్న స్వేచ్ఛా నిర్ణయంతో ఎదురయ్యే ఫలితాలేమి?**

## గురువారం                                                   అక్టోబరు 30

## సమాధాన కర్తయగు అధిపతి

**తన ప్రజల కొరకు దేవుడు ఆశించిన భవిష్యత్తును గూర్చి ఈ వాక్యములు ఏమి వివరించుచున్నవి? యెషయా 9:6; 11:1-5; 60:17; హోషేయ 2:18; మీకా 4:3.**

.......................................................................................................

ఈ వారము యొక్క పాఠము పాతనిబంధన కాలములో దేవుడు సహాయము చేసిన యుద్ధములను గురించి దృష్టి పెట్టినను, మరొక ప్రాముఖ్యమైన సమాధానకర్తయైన మెస్సియ్యాను గూర్చిన ప్రాముఖ్యమైన అంశమును పాతనిబంధన ప్రవక్తలు వివరించగా దానియందు కూడా మన దృష్టి పెట్టవలసియున్నది. మెస్సియా "సమాధానకర్తయగు అధిపతిగా" చిత్రీకరించబడెను (యెషయా 9:6) సమాధానముతో నిండిన ఒక రాజ్యమును ఆయన నెలకొల్పబోవుచున్నాడు. అందులో సింహము మరియు గొఱ్ఱెపిల్ల కలిసి మేత మేయును (యెషయా 11:1-8) ఆ

రాజ్యములో గాయపడుట గాని, నాశనమగుట గాని ఉండదు (యెషయా 11:9) అక్కడ సమాధానము రాజ్యమేలును (యెషయా 60:17) సమాధానము ఒక నది వలె ప్రవహించును (యెషయ 66:12).

**2రాజులు 6:16-23 చదువుడి. దేవుడు తన ప్రజల కొరకు మానవ జాతియంతటికి ఏర్పాటు చేసియుంచిన దానిని గూర్చి ఈ వాక్యము లేమి చెప్పుచున్నవి?**

ఎలీషా చూపించిన చొరవ వలన సిరియా సైన్యమునకు ఆహారమును అందించిన వృత్తాంతమును ఒకసారి పరిశీలించండి. వారిని సంహరించుటకు బదులు వారికి ఆహారమునిచ్చెను (2రాజులు 6:22) దేవుడు ఎల్లప్పుడు తన ప్రజలకు చూపించాలనుకున్న సమాధానము మరియు ఆదర్శవంతమైన ఆయన లక్ష్యం ఎలిషా వారికి చూపించెను. శత్రు సైన్యమును చుట్టుముట్టిన కంటికి కనిపించని సైన్యము యొక్క అధిక సామర్థ్యమును గూర్చి ఎలీషాకు పరిపూర్ణముగా తెలిసే యున్నది (2రాజులు 6:17) మన భూగ్రహము మీద ప్రభావము చూపుచున్న సంఘర్షణలో దేవుడు కలుగజేసుకొనియున్నాడు. ఆ సంఘర్షణ యొక్క లక్ష్యము నిరంతరము కొనసాగవలెనని కాదు గాని శత్రువును ఒక బానిసగా పరిగణించి బానిసత్వము చేయించుకోవాలని కాదు గాని వీటికి బదులుగా శాశ్వతమైన సమాధానము నెలకొల్పాలనునదే ఆ విశ్వ సంఘర్షణ యొక్క అభిమతము. "కత్తి పట్టువారందరు కత్తితోనే నశించెదరు" (మత్తయి 26:52) అన్నట్లుగ సమాధానము, సమాధానమును పుట్టించును. ఇక్కడ పేర్కొనబడిన వృత్తాంతము ఈవిధముగా ముగిసినది.

"అతడు వారి కొరకు విస్తారమైన భోజన పదార్థములను సిద్ధపరచగా, వారు అన్నపానములు పుచ్చుకొని రాజు సెలవు పొంది తమ యజమానుని యొద్దకు పోయిరి. అప్పటి నుండి సిరియనుల దండు వారు ఇశ్రాయేలు దేశములోనికి వచ్చుట మానిపోయెను" (2రాజులు 6:23).

**యేసును అనుకరించుటకు ఎన్ని మార్గములున్నవో, అన్ని మార్గములను గూర్చి ఆలోచించుడి. మీరు సమాధానమును నెలకొల్పే ప్రతినిధులుగా ఉండుడి. మీ వ్యక్తిగత జీవితము ఇప్పుడు ఏ స్థితిలో ఉన్నది? ఏ రీతులలో నేమి, ఎటువంటి సంఘర్షణలను మీరు ఎదుర్కొనుచున్నను, ఘర్షణకు మీరు కారకులు కాకుండా సమాధానమునకు ప్రతినిధులుగా ఉండగలరా?**

**శుక్రవారం** **అక్టోబరు 31**

## అదనపు అధ్యయనము

ఎలెన్ జి వైట్ పితరులు మరియు ప్రవక్తల నుండి యెరికో పట్టణము యొక్క పతనము పుటలు 491-493 చదువుడి.

బైబిలులో ఉన్న ప్రతి విషయమును గూర్చి దానియొక్క నేపథ్యము మరియు దానిలో ఉన్న సమాచారమునంతటిని తెలుసుకోవడం చాలా ప్రాముఖ్యము. మనము ముందుగానే చూచినట్లు విశ్వసంఘర్షణ మరియు దేవుడు ఒక న్యాయాధిపతిగా ఉన్నాడనే విషయాలను గూర్చి కూడా మనము తెలుసుకొనినట్టుగానే ఈ కనానీయులతో జరిపిన యుద్ధములను గూర్చి కూడా మనము అర్థము చేసుకొనవలసి యున్నది.

దేవుడు త్వరగా కోపపడడు. పాపముతో నిండిన దుర్మార్గపు దేశములకు దేవుడు ఒక కృప కాలము ఇచ్చెను. ఆ కృప కాలములో దేవుని గూర్చి, ఆయన స్వభావమును గూర్చి తెలుసుకొని ఆయనను వెంబడిస్తారేమో అనే ఆశతో వారికి సమయమివ్వబడినది. వారికి ఇవ్వబడిన వెలుగు ప్రకారము తీర్పు తీర్చబడుదురు. వెలుగు స్వీకరించుటకు వారు తిరస్కరించి, దేవుని మార్గములను వెంబడించుటకు బదులుగా వారి సొంత మార్గములను ఎంచుకొని వాటి వెంబడి వెళ్ళుటకు నిశ్చయించుకున్నారు. అయితే కనానీయులను దేవుడు తక్షణమే ఎందుకు నాశనం చేయలేదు? ఎందుకు చేయలేదో కారణమును వివరించెను. అమోరీయుల పాపము పరిపూర్ణము కాలేదు. క్రమేణ పాపములోనికి అంతకంతకు కూరుకొనిపోవుచున్నారు. దేవుడు వారి పాపమును సహించలేని స్థితికి దిగజారినప్పుడు, వారిని కాపాడలేక సమూల నాశనము చేయును. ఆ సమయము వచ్చువరకు, పాపము పరిపూర్ణమయ్యే వరకు, వారి యెడల ఉన్న దేవుని ఉగ్రత వారి మీద చూపించకుండా ఆలస్యము చేయబడును. ప్రతి ప్రజలకును, ప్రతి దేశమునకు కృప కాలము ఒకటి ఉంది. ఎవరైతే దేవుని ధర్మశాస్త్రమును నిరర్ధకము చేస్తారో వారు దుర్మార్గము చేయుటలో ఒక్కొక్క మెట్టు పైకి ఎక్కుదురు. పిల్లలు వారి తల్లిదండ్రుల యొక్క తిరుగుబాటు స్వభావమును వారసత్వముగా పొందుదురు. వారి తల్లిదండ్రులకన్నా ఘోరముగా ప్రవరిస్తారు. దేవుని ఉగ్రత వారి మీద కుమ్మరింపబడే వరకు వారు ఆవిధమైన దుర్మార్గ ప్రవర్తనలోనే జీవిస్తారు. శిక్షించుట ఆలస్యమైనంతమాత్రాన శిక్ష తక్కువ చేయబడదు" ఎలెన్ జి వైట్, వ్యాఖ్యానము, ఎస్‌డి ఎ బైబిలు వ్యాఖ్యానము సంపుటి 2, పుట 1005.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. దేవుడు మనకు న్యాయాధిపతియే గాక, విశ్వమంతటికి సర్వోన్నతమైన న్యాయాధిపతియై యున్నాడు అనే అంశమును మీ తరగతిలో చర్చించండి. మన రక్షణకు మరియు సువార్తకు దేవుడు మన న్యాయాధిపతి అనే విషయము ఏవిధముగా అది సువార్తకు పునాది వంటిదై యున్నది?

2. కనానీయుల వృత్తాంతము ద్వారా మనము దేవుని యొక్క సహనమును, న్యాయమును ఏవిధముగా చూడగలుగుచున్నాము? తోటి మానవులతో వ్యవహరించినపుడు దేవుని స్వభావమును ఏవిధంగా వారికి ప్రతిబింబింపచేయగలం?

3. స్వేచ్ఛా చిత్తము యొక్క ప్రాథమిక స్వభావము ఏవిధంగా ఉంటుందో ఆలోచించుడి. ఎన్నిక చేసుకునే స్వేచ్ఛ మనకున్నది. దానిని దేవుడు ఏవిధముగా గౌరవిస్తున్నాడు? ప్రేమ మరియు స్వేచ్ఛ నిర్ణయాధికారము ఈ రెండింటి మధ్య ఉన్న బాంధవ్యమేమిటి?

4. పాతనిబంధన గ్రంథములో అనేక యుద్ధములను గూర్చి సంఘర్షణలను గూర్చిన వృత్తాంతములున్నవి. క్రైస్తవులు జీవిస్తున్న పరిసరాలలో సమాధానమును స్థాపించుటలో ఎట్టి పాత్రను పోషిస్తున్నారు?

❋✶❋